
నిరుపేదలకు కేటాయించిన స్థలం వద్ద నాగజ్యోతి

కాటాపురం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చేందుకు నాయకుల కుట్రలు
- జడ్పీ మాజీ చైర్మన్ బడే నాగజ్యోతి

తాడ్వాయి, జనవరి 3 : మండలంలోని కాటాపురంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలను గుర్తించి స్థలాలకు పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. కాటాపురంలో శుక్రవారం లబ్ధిదారులు నాగజ్యోతిని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇళ్ల స్థలాలకు భూమి కొనుగోలు చేసి పట్టాలు ఇచ్చి పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిందని, అప్పటి మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగానే లబ్ధిదారులకు పట్టాలు అందించామని అన్నారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమకు భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదని అన్నారు. కొందరు తమకు కాకుండా తమ అనుచరులకు వచ్చేలా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాల పేద ప్రజల కోసం కొనుగోలు చేసిన భూమిని కాంగ్రెస్ కార్యకర్తలకు పంచేందుకు స్థానిక నాయకులు జాప్యం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గతంలో ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని అన్నారు. ఆమె వెంట నాయకులు రమణయ్య, శ్రీనివాసరెడ్డి, మోహన్‌రావు, గౌరమ్మ, దిలావర్‌ఖాన్, లాలయ్య, సత్యనారాయణ, సయ్యద్ హుస్సేన్, రజాక్, తిరుపతి, నర్సింగరావు, కృష్ణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వాజేడు తహసీల్దార్‌గా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

శ్రీరాముల శ్రీనివాస్

వాజేడు, జనవరి 3 : వాజేడు తహసీల్దార్‌గా శ్రీరాముల శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ గతంలో ఇక్కడే తహసీల్దార్‌గా పనిచేశారు. గత సెప్టెంబర్ నెలలో ములుగు కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లారు. నాలుగు నెలల తరువాత ఇదే మండలంలో తహసీల్దార్‌గా పోస్టింగ్ ఇవ్వడంతో శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమన్వయంతో సేవలు అందించాలని సూచించారు. పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. సమావేశంలో నాయబ్ తహసీల్దార్ రాహుల్‌చంద్రవర్మ, గిర్దవార్ కుమారస్వామి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వాజేడు నాయబ్ తహసీల్దార్ బదిలీ..

వాజేడు నాయబ్ తహసీల్దార్‌గా 17నెలలుగా విధులు నిర్వర్తిస్తున్న రాహుల్‌చంద్రవర్మను ఏటూరునాగారం తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఆయన స్థానంలో నూతన నాయబ్ తహసీల్దార్ వచ్చిన తరువాత ఆయన ఇక్కడ నుంచి రిలీవ్ కానున్నట్లు తెలిసింది.

ఆరోగ్యశ్రీ వైద్యసేవలపై అధికారుల ఆరా

రోగులతో మాట్లాడుతున్న అధికారులు

ఏటూరునాగారం, జనవరి 3 : వరంగల్, హనుమకొండలోని రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్యశాలలను ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు అధికారులు శుక్రవారం సందర్శించారు. సంరక్ష, శ్రీనివాస కిడ్నీ సెంటర్, అజర, గార్డియన్, ప్రతిమ క్యాన్సర్, ఎన్ఎస్ఆర్, రోహిణి, అపోలో, రిలీఫ్, రెడ్‌క్రాస్ ప్రైవేట్ వైద్యశాలలను అధికారులు సందర్శించి ఆరోగ్య సేవలను పరిశీలించారు. ఆరోగ్యశ్రీ రోగులకు అన్ని వసతులు ఉచితంగా అందుతున్నాయో..? లేదో అ డిగి తెలుసుకున్నారు. గ్రామీణ నిరుపేదలకు ఆరోగ్య శ్రీ వరం లాంటిదని అందరూ వినియోగించుకోవాలని కోరారు. అర్థోపెడిక్, న్యూరోలాజీ, యురాలజీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, పాలిట్రామా, తలసేమియా వంటి సేవలు ఉచితంగా రాజీవ్ ఆరోగ్యశ్రీలో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్, ఐటీడీఏ ఎస్‌వో సురేశ్‌కుమార్, ఎన్‌హెచ్‌ఎం ప్రోగ్రాం మేనేజర్ మహేందర్, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ విక్రమ్, టీం లీడర్లు సుమన్, మధు, ఆరోగ్య మిత్రా కొండా రమేశ్ పాల్గొన్నారు.

బాక్సింగ్ క్రీడాకారిణులకు కాంస్య పతకాలు

నవీన, సోనియా

ములుగురూరల్, డిసెంబర్ 3 : సీఎం కప్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన నవీన, సోనియా అనే ఇద్దరు విద్యార్థులు కాంస్య పథకాలు సాధించినట్లు కోచ్ మామిడిపెల్లి రమేశ్ శుక్రవారం తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ నుంచి ఈ నెల 2వ తేదీ వరకు ఎల్బీ స్టేడియంలో జరిగిన పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి ఈ పతకాలు సాధించినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

మహిళా విద్యాభివృద్ధికి సావిత్రీబాయి పూలే కృషి

- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో జయంతి వేడుకలు
- హాజరైన కలెక్టర్, ఎమ్మెల్యే జీఎస్ఆర్

సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

భూపాలపల్లి రూరల్ : ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

కృష్ణకాలనీ/ భూపాలపల్లి రూరల్/ గణపురం/ మహాముత్తారం/ మహదేవపూర్ (కాటారం)/ మొగుళ్లపల్లి/ మల్హార్/ ములుగురూరల్/ఏటూరునాగారం/గోవిందరావుపేట/వెంకటాపూర్, జనవరి 3 : మహిళల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన గొప్ప వ్యక్తి సావిత్రీబాయి పూలే అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర హాజరై సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళల జీవితాల్లో వెలుగులు నింపి, పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దిన మహా మనిషి అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్‌యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. అలాగే జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐడీవోసీ కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్‌శర్మ హాజరయ్యారు. ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా ఎంపికైన 12 మందిని శాలువా, మెమెంటోలతో సత్కరించారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, కౌన్సిలర్లు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. భూపాలపల్లి ఉన్నత పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సింగరేణి పాఠశాలలో హెచ్ఎం జాన్సీరాణి ఆధ్వర్యంలో మహిళా టీచర్లను శాలువాతో సత్కరించారు. ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు. గణపురం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్, మోడల్ స్కూల్‌లో మహిళా ఉపాధ్యాయులకు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం దేసు సతీశ్ కుమార్, ఎంపీపీఎస్ హెచ్ఎం దూలం కుమారస్వామి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మహాముత్తారం మండలంలో రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి పాల్గొన్నారు. మహదేవపూర్, కాటారం మండలాల్లో సావిత్రీబాయి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మహిళా కార్యదర్శి కల్పనను శాలువా కప్పి సన్మానించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, ఆల్ఇండియా అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగాల రామయ్య, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు బెల్లంపల్లి సురేశ్, బీసీ సంఘం నాయకులు సమ్మయ్య, బాపురావు పాల్గొన్నారు. మొగుళ్లపల్లి మోడల్ స్కూల్‌లో మహిళా ఉపాధ్యాయులను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రఘుపతి సన్మానించారు. ఉపాధ్యాయులు రామకోటేశ్వర్, ప్రణీత, అరుణ, అనిత, నికితకీర్తి, రాజ్ కుమార్ పాల్గొన్నారు. మల్హార్ మండలం పెద్దతూండ్ల ఉమ్మడి గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మల్హార్‌రావు, మాజీ సర్పంచ్ బానోత్ కిషన్, పెద్దతూండ్ల కమిటీ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంతోపాటు పత్తిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో బాలల సంఘం గౌరవ అధ్యక్షుడు, ఉపాధ్యాయులు సుతారి మురళీధర్ పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్వేరోస్, ఎస్డీసీ జిల్లా శాఖల ఆధ్వర్యంలో, మంచినీళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం దిలీప్, ఉపాధ్యాయుడు ఉమాశంకర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రేణుక, మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు చిటమట రఘు, హెచ్ఎం సాంబశివరావు పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలం చల్వాయి ప్రభుత్వ పాఠశాలలో ఎంఈవో దివాకర్, హెచ్ఎం సమ్మయ్య పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల, మైనార్టీ కళాశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సీనియర్ ఉపాధ్యాయుడు జనగాం బాబురావు, మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ వందన, లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నకాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల
పురోగతిపై సబ్ కలెక్టర్ ఆరా

మహదేవపూర్, జనవరి 3 : మండలంలోని చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల పురోగతిపై కాటారం సబ్ కలెక్టర్ మాయంక్ సింగ్ ఆరా తీశారు. శుక్రవారం ఆయన తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టిన కెనాల్ భూసేకరణతో పాటు పలు సాంకేతిక అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం ఐసీడీసీఎస్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలపై ఆరా తీశారు. అంగనాడీల పనితీరుపై సీడీపీవో రాధికను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డీటీ కృష్ణ, సీడీపీవో రాధిక, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

ములుగురూరల్, జనవరి 3 : సివిల్ సప్లై హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో సివిల్ సప్లై గోదాం వద్ద హమాలీలు చేపడుతున్న నిరవధిక సమ్మె శుక్రవారం 3వ రోజుకు చేరుకోగా వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ సమ్మెలో హమాలీలు కార్మికులు మొలుగూరి రాంబాబు, రొంటాల రమేశ్, ఇనుముల భిక్షపతి, ఇనుముల రఘుపతి, యాట పైడి, మాసపాక భిక్షపతి, లెంకపల్లి రాజు, బోయిని అరుణ్, కేతపాక సుమన్, ఎనగందుల రవి, మంద సారంగం, చాతాల కుమార్, ఓరుగంటి కృష్ణ, మారపాక రాకేశ్, జూపాక మహేశ్, బొచ్చు నరేశ్, చింత నరేశ్, అల్లూరి రాజు, ఈసంపెల్లి కుమారస్వామి, మామిడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ రేట్లు పెంచాలి

వెంకటాపురం(నూగూరు) : సివిల్ సప్లై అధికారులు హమాలీ కార్మికులకు రేట్లు పెంచుతూ జీవోను విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో హమాలీలు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు రమేశ్, రాంబాబు, రవి, రామకృష్ణ, గిరిబాబు, కృష్ణ, వెంకటేశ్వర్లు, గోపాల్, సాంబరావు, నరేశ్, శ్రీను పాల్గొన్నారు.

సీఆర్టీలను రెగ్యులర్ చేయాలి

ఏటూరునాగారం, జనవరి 3 : సీఆర్టీలను రెగ్యులర్ చేయాలని టీఆర్టీఎఫ్ నాయకుడు పోరిక్ శ్రావణ్‌కుమార్ కోరారు. మండలకేంద్రంలో 12రోజులుగా సీఆర్టీలు చేసిన సమ్మెకు శుక్రవారం సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కాంటిజెన్సీ వర్కర్లు సమ్మక్క, జయలలిత, సంతోష, తదితరులు తమ సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో సీఆర్టీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొడెం రవీందర్, జిల్లా అధ్యక్షుడు కొండా రామయ్య, రాజు, రవీందర్, రాములు, సంపత్, నాగరాజు, కీర్యా, లాలూ, ప్రసాద్, రాజయ్య, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

మాన్యం భూమిని జీపీ ఆధీనంలో ఉంచాలి

వాజేడు, జనవరి 3 : మండలంలోని పేరూరు గ్రామంలో గత 40యేళ్లుగా దేవుడి మన్యం పేరుతో ఉన్న భూమిని కొందరు అధికారబలంతో విక్రయించాలని చూస్తున్నారని, దానిని గ్రామపంచాయతీ ఆధీనంలో ఉండేలా చూడాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు పేరూరు గ్రామానికి చెందిన కుర్సం కృష్ణమూర్తి, అట్టం రఘుపతి శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయకు, తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ రాహుల్‌చంద్రవర్మకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. పేరూరులో పూర్వం నుంచి రాముడి గుడితోపాటు తాగునీటి ట్యాంక్ ఉన్న భూమిని గ్రామస్తులు దేవుడి మన్యం భూమిగా భావిస్తారని తెలిపారు. ఆ భూమిని విక్రయించేందుకు చూస్తున్నందున అధికారులు విచారణ జరిపి ఆ భూమి గ్రామపంచాయతీ ఆదీనంలో ఉండేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

మంథని నియోజకవర్గంలో
పీఏసీఎస్‌లు ఏర్పాటు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు
- పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్లకు వినతి

మాట్లాడుతున్న మధు

పెద్దపల్లి, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో విస్తరించి ఉన్న మంథని నియోజకవర్గంలో కొత్తగా పీఏసీఎస్‌లను ఏర్పాటు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పుట్ట మధు డిమాండ్ చేశారు. శుక్రవారం తన సహాయకుడు రఘు ద్వారా జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లు కోయ శ్రీహర్ష, రాహుల్ శర్మకు పెద్దపల్లి జిల్లాలో 3, భూపాలపల్లి జిల్లాలో నాలుగు పీఏసీఎస్‌లను ఏర్పాటు చేయాలని వినతిపత్రాలు పంపించారు. ఈ సందర్భంగా ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడుతూ.. మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి మండలాల్లోని 80గ్రామాలకు కేవలం 3 పీఏసీసీలు మాత్రమే ఉన్నాయని, కాటారం, మహదేవపూర్, పలిమెల, మహాముత్తారం, మల్హార్ మండలాల్లోని సుమారు 90 గ్రామాల్లో 4 పీఏసీఎస్‌లు మాత్రమే ఉన్నాయన్నారు. దీని వల్ల సహకార సేవలను నియోజకవర్గంలోని రైతులు పూర్తిగా పొందలేకపోతున్నారని తెలిపారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, సీతంపల్లి, రామకృష్ణాపూర్, జిల్లెల్లపల్లి గ్రామాలను కలుపుతూ కొత్తగా ఖమ్మంపల్లి పీఏసీఎస్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా పలిమెల మండలం ఏర్పాటు కాగా ఆ మండల పరిధిలోని 8 గ్రామాలు ఇంకా మహదేవపూర్ పీఏసీఎస్ కిందనే ఉన్నాయని ప్రత్యేకంగా పలిమెల పీఏసీఎస్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే కాళేశ్వరానికి ప్రత్యేకంగా పీఏసీఎస్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాటారం మండలంలో దామెరకుంట, మహాముత్తారం మండలంలో బోర్లగూడెం కేంద్రంగా కొత్తగా పీఏఎస్ఎస్‌లను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కలెక్టర్లు కొత్త పీఏఎస్‌ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు.

సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే జీఎస్ఆర్

జూకల్ జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చిట్యాల, జనవరి 3 : రాష్ట్ర సమగ్రాభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీపూర్ తండా, చైన్‌పాక, జూకల్ గ్రామాల్లో నిర్మించిన నూతన జీపీ భవనాలను ప్రారంభించి, చింతకుంటరామయ్యపల్లిలో జీపీ భవనానికి, తిరుమలాపూర్‌లో అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మండలకేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు 12 కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిట్యాల ఏఎంసీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, పీఆర్ డీఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ, మాజీ జడ్పీటీసీలు పులి తిరుపతిరెడ్డి, ఓరం సమ్మయ్య, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కామెడి రత్నాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేస్తాం..

భూపాలపల్లి రూరల్ : అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి పట్టణం, మండలంలోని 99మంది లబ్ధిదారులకు రూ. 99,11,484ల కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడాకారులకు మెడల్స్

కృష్ణకాలనీ, జనవరి 3 : రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడల్లో జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులకు గోల్డ్, బ్రాంచ్, సిల్వర్ మెడల్స్ సాధించినట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిల్లర రఘు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యోగా విభాగంలో పొడెం పూజ గోల్డ్ మెడల్, రెస్లింగ్‌లో సహస్ర బ్రాంచ్ మెడల్, బాక్సింగ్‌లో కమల్‌నాథ్ గోల్డ్ మెడల్, కిక్ బాక్సింగ్‌లో చార్మి బ్రాంజ్ మెడల్, వెయిట్ లిఫ్టింగ్‌లో మనోజ్ బ్రాంచ్ మెడల్, వూషూలో ఎన్ శైలజ, కే మనోజ్ బ్రాంచ్ మెడల్స్ సాధించారన్నారు.

అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన వాలీబాల్, హ్యాండ్ బాల్ పోటీల్లో పలువురు క్రీడాకారులు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.

రూ.267 కోట్ల నష్టాల్లో భూపాలపల్లి

- సమష్టి కృషితో లక్ష్యాలు సాధిద్దాం
- ఉత్పత్తి వ్యయం తగ్గించుకుంటేనే మనుగడ
- ఓసీ-3పై ప్రత్యేక ఫోకస్
- ఏరియా సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి

క్రీడాకారులను సన్మానిస్తున్న జీఎం రాజేశ్వర్‌రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి. జనవరి 3 (నమస్తే తెలంగాణ) : భూపాలపల్లి ఏరియా రూ. 267 కోట్ల నష్టాల్లో ఉందని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుంటూ ముందుకెళ్తేనే నష్టాలను తగ్గించుకోవచ్చని భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగులు, అధికారులు పరస్పర అవగాహన, సమష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధిద్దామన్నారు. నష్టాలను తగ్గించుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున బదిలీలను పూర్తిగా నిలిపివేశామని, మార్చి వరకు ఎలాంటి బదిలీలు చేయొద్దని ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. భూపాలపల్లి భూగర్భ గనుల్లో అధిక గ్రేడియంట్ ఉండడంతో ఉత్పత్తిలో కొంత మేరకు వెనుకబడినా, అన్ని ఏరియాలతో ఉత్పత్తిలో పోటీపడుతున్నట్లు చెప్పారు. భూపాలపల్లి పట్టణం పరిధిలో మూడు భూగర్భ గనులు ఉన్నందున వాటిలో బొగ్గు వెలికితీస్తూ ఇసుకను నింపుతున్నామన్నారు. ఉత్పత్తితో పాటు బొగ్గు రవాణాలో జరిగే అవాంతరాలను క్రమక్రమంగా తొలిగిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. భూపాలపల్లి సింగరేణి వైద్యశాలలో వైద్యుల కొరతను తీర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, ఇటీవల నలుగురు వైద్యులను నియమించామన్నారు. ఏరియాలో డిసెంబర్‌లో 74 శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు 96 శాతం ఉత్పత్తి జరిగిందని తెలిపారు. కాకతీయ గనుల్లో రోజుకు 13,073 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఉత్పత్తితో పాటు కార్మిక సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ప్రతి నెలా క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహిస్తూ పారదర్శకంగా కేటాయిస్తున్నామని చెప్పారు. భూపాలపల్లిలో నిరుద్యోగుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమం త్వరలో ప్రారంభించబోతున్నామని, ఇది నిరుద్యోగులకు వరమన్నారు. గడ్డిగానిపల్లి, కొండంపల్లి, గ్రామాలను త్వరలో మెడికల్ కళాశాల సమీపంలోకి తరలిస్తామని, ఇందుకోసం డబ్బులను కలెక్టర్ వద్ద డిపాజిట్ చేశామని తెలిపారు. కేటీకే-5 ఇంక్లైన్ సమీపంలో త్వరలో మట్టి నుంచి ఇసుక తయారు చేసే మరో ప్లాంటు ను ప్రారంభిస్తామని చెప్పారు. అధికారులు కవీంద్ర, మా రుతి, జ్యోతి, వెంకట్రామ్‌రెడ్డి, మనోహర్, గణేశ్, మురళీమనోహర్, శ్రావణ్‌కుమార్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానించిన జీఎం

భూపాలపల్లి రూరల్ : గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించిన ఉద్యోగులను జీఎం రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో ఘనం